కేంద్ర మంత్రిని కలిసిన యోగ్‌రాజ్‌సింగ్



గోల్కొండ: ప్రధాని నరేంద్రమోదీ సాహసోపేతమైన నిర్ణయాల కారణంగానే మన దేశం అగ్రదేశాలకు దీటుగా నిలిచిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. నగరానికి వచ్చిన ఆయనను బీజేపీ నాయకుడు యోగ్‌రాజ్ సింగ్ ఆదివారం కలిసి శాలువా కప్పి జ్ఞాపిక అందజేశారు.

ఏఐఎంఐఎంలో చేరిక



అసదుద్దీన్‌తో సమావేశమైన ఆయేషా పర్వీన్

నాంపల్లి: కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకురాలు, గతంలో రెడ్‌హిల్స్ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేసి ఓడిపోయిన ఆయేషా పర్వీన్ ఏఐఎంఐఎంలో చేరారు. ఈ మేరకు ఆదివారం ఆమె దారుస్సలాంలోని ఏఐఎంఐఎం పార్టీ కార్యాలయంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీని కలిసి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయేషా పర్వీన్‌ను ఏఐఎంఐఎం ప్రధాన కార్యదర్శి అహ్మద్ పాషా ఖాద్రీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌తో పాటుగా పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలి



కేఆర్.రాజ్‌కుమార్

అబిడ్స్: పాత పెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశ పెట్టే వరకు ఉద్యోగులంతా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు కేఆర్.రాజ్‌కుమార్ హెచ్చరించారు. 20 ఏళ్ల క్రితం ప్రవేశ పెట్టిన కొత్త పెన్షన్ విధానం ఉద్యోగులకు ఎలాంటి లాభం లేదన్నారు. ఉద్యోగులు రిటర్మెంట్ అయిన తర్వాత కొత్త పెన్షన్ విధానంతో సుఖఃజీవనం గడపలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. పాత పెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరుతూ సెప్టెంబర్ 1న ఉద్యోగులందరూ ఆర్టీసీ కల్యాణ మండపం నుంచి తలపెట్టిన ఉద్యమబాట విజయవంతం చేయాలని రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు.

బహుమతుల ప్రదానం



విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి

చాంద్రాయణగుట్ట: లలితాబాగ్ మల్లికార్జున నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన ఆపరేషన్ సింధూర్ థీమ్ గణనాథుడి మండప సన్నిధిలో నిర్వహించిన ముగ్గుల పోటీలు, రాధాకృష్ణ వేషధారణలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరైన గౌలిపురా కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి గుండు శ్రీకాంత్, వైస్ చైర్మన్ సుశీల్ కుమార్ చారి, సభ్యులు మనీష్, అరుణ్, నవీన్, భరత్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ర్యాలీలో కార్పొరేటర్ వసీవుద్దీన్, ఇతరులు

యాకుత్‌పురా: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని రెయిన్ బజార్ కార్పొరేటర్ మహ్మద్ వసీవుద్దీన్ సూచించారు. స్వచ్ఛభారత్, స్వస్థ్ భారత్ ప్రాజెక్టు మిషన్ ఆధ్వర్యంలో ఆదివారం యాకుత్‌పుర్‌లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానిక బస్తీవాసులు తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వాతావరణంలో నెలకొంటున్న మార్పులతో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సంతోష్‌నగర్ సర్కిల్ పారిశుద్ధ్య, మలేరియా విభాగం అధికారులు, సిబ్బంది, క్రిస్టల్ మిషన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.



గీతానగర్‌లో..శాంతయ్య, బాలకృష్ణ, ప్రవీణ్‌కుమార్ తదితరులు



సందేపాగా గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో..



భారత నవయుగ సమాజం కమిటీ ఆధ్వర్యంలో..



గణనాథులను నిమజ్జనానికి తీసుకువచ్చిన మహిళలు



ఆసిఫ్‌నగర్‌లో గోగికర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో..



లంగర్‌హౌస్‌లోని వక్రతుండ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



జాంబాగ్‌లోని బాల గణపతి మండపంలో..కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్



రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..దామోదర్ గుప్తా



చైతన్య నవయూత్ గణనాథుని పూజల్లో బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు తదితరులు

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా

వినాయక నవరాత్రి ఉత్సవాలు చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. భక్తులు గణనాథుడి మండపాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. పలు ప్రాంతాల్లో అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు ఆయా మండపాల్లోని గణపయ్యలను దర్శించుకొని పూజలు చేశారు. ఐదు రోజుల పూజలు పూర్తి కావడంతో పలు పలు ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను ఆటపాటలతో నిమజ్జనాలకు తరలించారు. – చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం



కుత్బిగూడ పోచమ్మ గల్లీలోని ముత్యాలమ్మ, నల్లపోచమ్మ ఆలయంలో..



డిగ్నిటీ హౌసింగ్ కాలనీలో.. డాక్టర్ నాగనాథ్ మాశెట్టి



గోల్కొండ పోలీస్‌స్టేషన్‌లో.. సౌత్ వెస్ట్ జోన్ అదనపు డీసీపీ కృష్ణగౌడ్ తదితరులు



ఆల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ నమునాలో..



గోల్కొండ రిసాల బజార్‌లో.. శ్రీకాంత్‌చారి తదితరులు



అలియాబాద్‌లో గొల్లగూడ యువజన సంఘం ఆధ్వర్యంలో..



లలితాబాగ్‌లో.. శివకుమార్, హనుమంతరావు



హిందీనగర్‌లో.. మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్



సీతారామ్‌భాగ్‌లో.. కాంగ్రెస్ నేత జి.వెంకటేష్, సంజీవ్ యాదవ్



జెడ్ కేఫ్ గణేష్ మండపంలో..



గుడిమల్కాపూర్ సింధూర్ గణేష్ మండపంలో నగర జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తదితరులు



కళారాధన యూత్ అసోసియేషన్ మండపంలో.. శ్రీకాంత్‌యాదవ్ తదితరులు



మార్కండేయనగర్ విజయలక్ష్మీ గణపతి మండపంలో..



సిద్ధి వినాయక అసోసియేషన్ గణనాథునికి పూజలు

శోభాయాత్రను ప్రశాంతంగా ముగించాలి

చాంద్రాయణగుట్ట: వినాయక నిమజ్జన శోభాయాత్రను త్వరగా ప్రారంభించి ప్రశాంత వాతావరణంలో ముగించాలని దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా అన్నారు. ఛత్రినాక పోలీస్‌స్టేషన్ పరిధిలోని మండప నిర్వాహకులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పెద్ద ఎత్తున వినాయక ప్రతిమలు ప్రతిష్ఠించిన ఈ ప్రాంతంలోని నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు. ముఖ్యంగా నిమజ్జనం రోజున ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు సూచించిన సమయానికి ప్రతిమలను వాహనాల పైకి ఎక్కించే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ మజీద్, ఛత్రినాక డివిజన్ ఏసీపీ చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్ కె.ఎస్.ప్రసాద్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీపీ స్నేహ మెహ్రా

దళితులపై కొనసాగుతున్న వివక్ష: రాజువస్తాద్



దళిత నాయకులతో రాజువస్తాద్

గోల్కొండ: స్వాతంత్య్రం వచ్చి 79ఏళ్లుగడుస్తున్నా దళితులపై ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని ఎస్సీ, ఎస్టీ హక్కుల పోరాట కమిటీ నాయకుడు ఎస్.రాజువస్తాద్ అన్నారు. ఆదివారం ఆయన గోల్కొండ రిసాలబజార్‌లో దళిత నాయకులతో కలిసి మాట్లాడారు. సొంత పనుల మీద ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లిన పేద దళితులను కార్యాలయ సిబ్బంది పట్టించుకోకుండా కులం పేరుతో దూషిస్తున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. నానల్‌నగర్‌లోని కోవెల రంగనాయక స్వామి ఆలయ పరిరక్షణ, అభివృద్ధి దశాబ్దాలుగా దళితులే చూస్తున్నారన్నారు. అయితే ఇటీవల ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆలయ పరిరక్షణ కోసం కృషి చేసిన దళిత సోదరులను కించపరిచే విధంగా మాట్లాడడం జరిగిందన్నారు. ఈ విషయంపై బాధితులు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బాబురావు, కాంబాల వి.ఎస్.రాజ్, బి.జంగయ్య, సారా వెంకటేష్, బోయమాన సత్యనారాయణ తదితరులున్నారు.

ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

దూద్‌బౌలి: సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన హైదరాబాద్లో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని దక్షిణ మండల డీసీపీ స్నేహ మెహ్రా అన్నారు. ఆదివారం టీం జేబీహెచ్ఎఫ్ గణేష్ మండపం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో పాల్గొని ఆమె పేదలకు రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...టీం జేవీ హెచ్ఎఫ్ గణేష్ మండపం ఆధ్వర్యంలో పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని రూ.11 లక్షలతో పేద విద్యార్థులకు విద్యతోపాటు 300 మందికి రేషన్ కిట్లు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ డీసీపీ చంద్రశేఖర్, బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమామహేంద్ర ఇన్‌స్పెక్టర్ టీం జేవీ హెచ్ఎఫ్ ప్రతినిధులు సమిత్ గౌడ్, సందీప్ గౌడ్, విజయ్ నర్సింగ్ పాల్గొన్నారు.



రేషన్ కిట్లను అందజేస్తున్న దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా

ఉత్సవాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి



మాట్లాడుతున్న ఏసీపీ శ్యాంసుందర్

డబీర్‌పురా: వినాయక ఉత్సవాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని మీర్‌చౌక్ డివిజన్ ఏసీపీ శ్యాంసుందర్ అన్నారు. ఆదివారం కాలికబర్ ఆర్యసమాజ్ ప్రాంతంలోని మండపాల నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..వినాయక ఉత్సవాల సందర్భంగా డివిజన్ పరిధిలోని మండపాల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మీర్‌చౌక్ ఇన్‌స్పెక్టర్ రాచకొండ రవీందర్, డీఐ పాపయ్య, ఎస్సై సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పీఈటీ పోస్టుల భర్తీకి ప్రత్యేక డీఎస్సీ ప్రకటించాలి

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ సమగ్ర క్రీడాభివృద్ధికి ప్రత్యేక డీఎస్సీతో పీఈటీ పోస్టులను భర్తీ చేయాలని వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ (పెటాటీఎస్) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆదివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాఘవరెడ్డి, కార్యదర్శి కృష్ణమూర్తి గౌడ్ సీఎం రేవంత్‌రెడ్డికి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే క్రీడలను అభివృద్ధి చేసేందుకు ప్రతి స్కూల్, కాలేజీలలో పీఈటీలు ఉండాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని కానీ కాంట్రాక్ట్ పద్ధతులలో పీఈటీలను నియమించాలని భావించడం సమంజసం కాదన్నారు. 1804 ఉన్నత పాఠశాలలు, 2447 ప్రాథమికోన్నత పాఠశాలల్లో పీఈటీ పోస్టులు మంజూరు కాలేదని రెగ్యులర్ డీఎస్సీలో వీటిని భర్తీ చేస్తారని ఎదురు చూస్తున్న అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు.

మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

విజయనగర్‌కాలనీ: మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఘటన ఆదివారం టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ బి.అభిలాష్ తెలిపిన వివరాల ప్రకారం..రాజేంద్రనగర్ బుద్వేల్‌కు చెందిన వహిదాబేగం భర్త షేక్ మక్బుల్ మూడు నెలల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భర్త ఆచూకీ తెలియకపోవడం వహిదాబేగం తెలిసినవారు, బంధుమిత్రుల వద్ద వాకాబు చేసిన ఫలితం లేదు. దీంతో తెలిసినవారి ద్వారా ఆసిఫ్‌నగర్ జిర్రాలో ఎలక్ట్రిక్ పరికరాలకు మరమ్మతులు నిర్వహించే అహ్మద్‌ఖాన్ మంత్ర తంత్రాల ద్వారా ఆచూకీ తెలియజేస్తాడని తెలిసి ఆమె అతని వద్దకు ఆదివారం వెళ్లింది. ఆమెతో మాట్లాడుతూ అహ్మద్‌ఖాన్ అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో ఆమె కేకలు వేయగా స్థానికులు వచ్చి అతడిని చితకబాదారు. వహిదాబేగం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

గాంధేయ వాదులకు సన్మానం



గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో పలువురు గాంధేయవాదులను ఆదివారం రవీంద్రభారతిలో సత్కరించారు. ఈ సందర్భంగా లంగర్‌హౌస్ బాపూ విగ్రహ కమిటీ సభ్యులు ఆకుల రవీందర్‌రావుకు జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు, స్వదేశీ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పన్ను చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు



డైరెక్టర్ జనరల్ ఆనంద్ రాజేశ్వర్‌ను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

సుల్తాన్‌బజార్: పన్ను చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని తెలుగు రాష్ట్రాల ఆదాయపు పన్ను (దర్యాప్తు) డైరెక్టర్ జనరల్ ఆనంద్ రాజేశ్వర్ బైవార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం అబిడ్స్ తాజ్‌మహల్ హోటల్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆదాయపు పన్నుశాఖ దర్యాప్తు విభాగం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్ వేముల అధ్యక్షత వహించగా ఆనంద్ రాజేశ్వర్ బైవార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్థిక నేరాల వివిధ కోణాలను, అటువంటి నేరాల కొత్త రకాల ఆవిర్భావాన్ని పర్యవేక్షించడానికి, సమర్థవంతంగా పరిష్కరించడానికి ఆదాయ పన్ను విభాగం పని చేస్తుందన్నారు. అనంతరం అసోసియేషన్ కార్యవర్గం ఆనంద్ రాజేశ్వర్‌ను శాలువా జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆదాయపు పన్ను (దర్యాప్తు) అడిషనల్ కమిషనర్‌లు కె.శ్రీనివాసులు, జితేందర్ యాదవ్, సంఘం మాజీ అధ్యక్షులు రాందేవ్, హితేష్ జైన్, కార్యదర్శి ఆశిష్ జోషి, ఉపాధ్యక్షుడు పివి.నారాయణరావు, కోశాధికారి సోమేశ్వర్, దేవదాస్, హరిహరన్, అమృత్‌కుమార్ పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ దిష్టి బొమ్మ దహనం



గౌలిపురా చౌరస్తాలో..



కార్వాన్ దర్బార్ మైసమ్మ చౌరస్తా వద్ద..

గోల్కొండ: రాహుల్‌గాంధీ పరిపక్వత లేని నాయకుడని కార్వాన్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఉద్దడి జగదీష్‌కుమార్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీపై అనుచిత వాఖ్యలు చేసిన రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు ఆదివారం కార్వాన్ దర్బార్ మైసమ్మ చౌరస్తా వద్ద దహనం చేశారు. కార్యక్రమంలో కట్ల అశోక్, గంజి రఘునాథ్, ఠాకూర్ హీరాసింగ్, కె.బాలకృష్ణ, చంద్రకాంత్ తదితరులున్నారు.

బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఆధ్వర్యంలో..

గౌలిపురా: బిహార్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్‌గాంధీ తన ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఆధ్వర్యంలో గౌలిపురా చౌరస్తాలో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు గౌలీకర్ ధీరజ్‌లాల్, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్, మీడియా కార్యదర్శి జి.రఘుకాంత్, గౌలిపురా డివిజన్ అధ్యక్షులు ఇ.సుమన్ కుమార్ ముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.